# నీలగిరి ఎక్స్‌ప్రెస్


తెలుగు దిన పత్రిక

సంచిక : 78 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 17-6-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.




## జూలైలో పక్కాగా
# స్థానిక ఎన్నికలు?



### మంత్రుల సమావేశం కీలక నిర్ణయం

- ఎన్నికలను జరిపే విషయంలో మల్లగుల్లాలు
- సర్పంచ్ ఎన్నికలు ముంద ? ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలా? అనేది త్వరలో క్లారిటీ

**హైదరాబాద్ జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న స్థానిక ఎన్నికలకు ఒక అడుగు ముందుకు పడింది. సోమవారం నిర్వహించిన మంత్రుల సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. జులైలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలా..? లేదా ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్ పెట్టి తర్వాత

-మిగతా 2 లో






## కాళేశ్వరంతో ఏమాత్రం
# ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బీజెపీ స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్–జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్

-మిగతా 2 లో


## నేటినుంచే
# రైతు భరోసా అందచేత

### రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ

- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్

-మిగతా 2 లో






## 'జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల.

దేశంలో 15 ఏళ్ల తర్వాత జన గణనకు నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ

**న్యూఢిల్లీ జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు పక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి

-మిగతా 2 లో



## ట్రంప్‌ను అంతమొందించే కుట్ర
### ఇరాన్‌పై నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు

**జెరూసలెం జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తున్నదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ టార్గెట్ ట్రంపేనని, ఆ దేశానికి ప్రథమ శత్రువు అమెరికా అధ్యక్షుడేనని చెప్పారు. అణు ఒప్పందాన్ని రద్దు చేసినందుకే ట్రంప్‌ను లేకుండా చేయాలని

-మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు
### మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ అసహనం



**హైదరాబాద్**
స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు.

-మిగతా 2 లో

## ఎన్ని కేసులు పెట్టిన
# భయపడేది లేదు



- ఇప్పటికే 14 కేసులు.. మరో 1400 కేసులు పెట్టుకో
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్

**హైదరాబాద్–జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు.

-మిగతా 2 లో



## ఆపరేషన్ కగార్‌ను ఆపాలి


- నేడు హైదరాబాద్‌లో మహాధర్నా
- హాజరు కానున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్**
ఆపరేషన్ కగార్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే ఆపాలనీ, కాల్పుల విరమణను ప్రకటించాలనీ, మావోయిస్టుల తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శాంతి చర్చల కమిటీ, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని

-మిగతా 2 లో

## పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

- విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా
- ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**విశాఖపట్నం,జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే...వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్

-మిగతా 2 లో

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# నేటినుంచే రైతు భరోసా అందచేత

(మొదటి పేజీ తరువాయి)

కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ. 9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ. లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేడు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తిప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే.. ÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ. 50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు.

## పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు.వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీనిని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళ్లు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ పుల్‌గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు.భోగాపురం ఎయిర్‌పోర్టు రెడీ అవుతోందని..త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుందని ప్రకటించారు.

## ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో మహాధర్నా జరగనుంది. మంగళవారం ఉదయం 11.30 గంటలకు ఈ ధర్నా ప్రారంభమవుతుంది. జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ జి హరగోపాల్, కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ ధర్నాలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి హరీశ్‌రావు, టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి కె నారాయణ, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కెజి రామచందర్, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి, ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, వీసీకే నాయకులు జిలకర శ్రీనివాస్‌తోపాటు ఆప్ నాయకులు మాట్లాడతారు. వారిలో ప్రముఖ పత్రికా సంపాదకులు కె శ్రీనివాస్, కె రామచంద్రమూర్తి, సినీనటుడు ఆర్ నారాయణమూర్తి, ఆలిండియా నాయకులు ఎంఎఫ్ గోపీనాథ్, సీఎస్సీ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, అరుణోదయ నాయకులు విమలక్క, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తదితరులు హాజరై ప్రసంగిస్తారు.

## జూలై లో పక్కాగా స్థానిక ఎన్నికలు ?

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలా..? అన్నదానిపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇవాళ కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా రైతుభరోసా, స్థానిక సంస్థల ఎన్నికలపైనే డిస్కషన్ జరిగింది. సమావేశంలో స్థానిక ఎన్నికలపై కీలక నిర్ణయం వెలువడనుందని అంతా భావించారు. అనుకున్నట్టుగానే నిర్ణయం వెలువడినా ఏ ఎన్నికలు ముందుగా నిర్వహిస్తారనేది కేబినెట్ సమావేశంలోనే తేల్చే అవకాశం ఉంది. ఎన్నికల సన్నద్ధతను సీఈవో కు తెలియజేస్తే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేస్తుంది. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతాయి. ఎంపీటీసీలను, జెడ్పీటీసీలను ఓటర్లు ఎన్నుకుంటారు. ఎన్నికైన ఎంపీటీసీలు మండల పరిషత్ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అలాగే జెడ్పీటీసీలు జిల్లా పరిషత్ ఛైర్మన్ ను ఎన్నుకుంటారు. పంచాయతీ ఎన్నికల విషయానికి వస్తే.. ఓటర్లు వార్డు సభ్యులకు, సర్పంచ్ కు నేరుగా ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఇండిపెండెంట్ గుర్తులపైనే ఎన్నికలు జరుగుతాయి. వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ను ఎన్నుకుంటారు. దీంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కనుంది.

## 'జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల.

(మొదటి పేజీ తరువాయి)

2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

## ట్రంప్ ను అంతమొందించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ భావిస్తున్నదని ఆరోపించారు. 2024లో రెండుసార్లు ఆయనను అంతమొందిం చడానికి ఇరాన్ ప్రయత్నించిందన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో నెతన్యాహూ మాట్లాడుతూ.. ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తున్నది. ఆయనే ఇరాన్‌కు నంబర్‌వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలో జరిగిన నకిలీ అణుఒప్పందాన్ని రద్దుచేసి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని చూస్తున్నదని చెప్పారు. ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఇరాన్ అణు కార్యక్రమాలు చేపడుతున్నదని నెతన్యాహూ అన్నారు. తమ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలావరకు వెనక్కి నెట్టాయని చెప్పారు. ప్రపంచ దేశాలన్నింటికీ ఇరాన్ పెనుముప్పుగా మారుతున్నదని వెల్లడించారు. అందుకే, దాడులు చేయడం తప్ప తమకు మరో అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ముప్పును సమూలంగా తొలగించేంతవరకు తమ పోరాటం ఆగదని, ఇజ్రాయెల్ తనను తానే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తున్నదని చెప్పారు. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కజేమీ, ఆయన డిప్యూటీ జనరల్ హసన్ మహాకిక్ చనిపోయారని నెతన్యాహూ వెల్లడించారు. ఐఆర్‌జీసీ నిఘా విభాగానికి చెందిన మరో కీలక అధికారిని కూడా మట్టుబెట్టినట్లు తెలిపారు. ఐడీఎఫ్ వైమానిక దాడుల్లో ఇప్పటికే రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి కూడా మరణించిన విషయం తెలిసిందే.

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

**2025 జూన్ 17, మంగళవారం తెలుగు పంచాంగం**




మాసం - పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
అష్టమి: జూన్ 16, రాత్రి 12:46 నుండి జూన్ 17, రాత్రి 1:46 వరకు
నవమి: జూన్ 17, రాత్రి 1:46 నుండి జూన్ 18, రాత్రి 2:46 వరకు
నక్షత్రం
అనూరాధ: జూన్ 17, మధ్యాహ్నం 4:10 వరకు
జ్యేష్ఠ: జూన్ 17, మధ్యాహ్నం 4:10 నుండి జూన్ 18, సాయంత్రం 5:38 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:47
సూర్యాస్తమయం: సాయంత్రం 6:48
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: రాత్రి 4:07
చంద్రాస్తమయం: రాత్రి 5:01 (జూన్ 18)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:09 AM - 4:57 AM
అభిజిత్ ముహూర్తం: 11:52 AM - 12:44 PM
అమృతకాలం: రాత్రి 7:56 - 9:35
అశుభ సమయాలు
రాహుకాలం: 3:32 PM - 5:10 PM
యమగండం: 9:04 AM - 10:42 AM
గులికకాలం: 12:20 PM - 1:58 PM
దుర్ముహూర్తం: ఉదయం 8:08 -9:01బీ రాత్రి 10:53 - 11:38
వర్జ్యం: రాత్రి 7:56 - 9:35

# మక్తమాదారంలో సొంత డబ్బులతో శ్రీనివాస్ గౌడ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

-మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభం
-సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ను అభినందించిన దశరథ్ నాయక్



కడ్తాల్,జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామంలో సొంత డబ్బులతో 100 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శ్రీకారం చుట్టిన గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అభినందించారు. తన సొంత డబ్బులతో గ్రామానికి చేస్తున్న సేవలను కొని ఆడారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను తన చేతుల మీదుగా ప్రారంభించారు. కోట్ల ఆస్తి ఉన్న గ్రామం కోసం రూపాయ ఖర్చు పెట్టని వారు ఎందరో ఉన్నారని తనకు ఉన్నదాంట్లో గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం తన కొంత సేవలు అందిస్తున్న శ్రీనివాస్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు,రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి,మాజీ ఉపసర్పంచ్ గణేష్,వార్డు సభ్యులు మహేందర్ గౌడ్,జనీల్ కుమార్,యాదగిరి,గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,నాయకులు కృష్ణయ్య,చందు,మల్లేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను ఆపి శాంతి చర్చలు జరపాలి- రమేష్




వనపర్తి,జూన్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మారణ హోమాన్ని ఆపి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. అడవుల్లో కాల్పులను విరమించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని రేపు హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించనున్న మహా ధర్నా గోడపత్రికలను విడుదల చేశారు. మాట్లాడుతూ.. అడవుల్లోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టి అందుకు అడవుల్లో ఉన్న మావోయిస్టులను ఆదివాసీలు గిరిజనులను తరిమి వేసేందుకే కేంద్రం ఆపరేషన్ కగారును చేపట్టిందన్నారు. దీనికి వ్యతిరేకంగా రేపు ఇందిరా పార్క్ లో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతోందని అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పృథ్వి నాదం, నేతలు శిరీష, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# కాశీ విశ్వనాథుని దర్శనం చేసుకున్న సేవాభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్





మహబూబ్ నగర్,జూన్16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాశీ విశ్వనాథుని ద్వాదశ జ్యోతిర్లింగాలలోని పుణ్యక్షేత్రములో పాలమూరు వాసి సేవాభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ ఎంతో పవిత్రమైన గంగానదిలో కుటుంబసమేతంగా గంగా స్నానం చేసి ఘట్లలో పూజ కార్యక్రమంలు నిర్వహించి, అక్కడ వున్న బ్రాహ్మణులకు వస్త్రధానం చేసి, పలు ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... కాశీ పుణ్యక్షేత్రంలో ఇప్పుడు చాలా వేడిగా ఉందని, అదేవిదంగా ఇక్కడ మనకు ప్రయివేట్ వసతి గృహాలు కూడా అందుబాటులో ఉన్నాయని, ప్రతిచోటా మనము చాలా జాగ్రత్తగా ఉండాలని, పవిత్రమైన కాశీ క్షేత్రములో మరియు చుట్టుప్రక్కల ఎన్నో చూడవలసిన ప్రదేశాలు వున్నాయని,ఎన్ని దేవాలయాలు చుసిన, ఎంత తిరిగిన తక్కువే అని,నాతో పాటు మా అమ్మగారు వరలక్ష్మి, పట్నం మనోజ్ కుమార్, రామలక్ష్మి (కాంతి) తదితరులు పాల్గొనడం జరిగింది అని తెలిపారు. గతములో కాశీకి వెళ్లాలంటే ఎంతో ఇబ్బందులు ఉండేవని, ఇపుడు వారివారి ఆర్థిక స్థోమతను బట్టి ప్రయాణాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తగు జాగ్రతలు తీసుకుని ప్రయాణించవచ్చునని,కొందరు 3,6,9రోజులు మరియు 9 నెలలు ఈ పుణ్యక్షేత్రములో నిద్రచేస్తున్నట్లు కొంతమంది యాత్రికులు తెలిపారని మా నీలగిరి ఎక్స్‌ప్రెస్ వార్త పత్రిక ప్రతినిధికి తెలిపారు.

# హై వోల్టేజ్ భయం పోయింది

-ఏళ్లుగా ఉన్న సమస్య వారం రోజుల్లోనే 11 కేవీ విద్యుత్ తీగల తొలగింపు, గ్రామస్థుల సంతోషం
-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు
-సహకారం అందించిన కేశంపేట మండలం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డికి కూడా అభినందనలు



కేశంపేట, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాకుండా వున్న హై వోల్టేజ్ విద్యుత్ సమస్య ను వినతిపత్రం ఇచ్చిన వారం రోజుల్లోనే పరిష్కరించిన నాయకులు సంబంధిత అధికారులు. ఇండ్ల పైనుండి ఉన్న 11 కిలో వోల్ట్ విద్యుత్ తీగలు తో ప్రతిరోజు భయం భయం గుప్పెట్లో ఉండేవారు వర్షాకాలం వచ్చు సరికి భయాందోళనకు గురిచేస్తున్న పరిస్థితిలో, వెంటనే స్పందించి వారం రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఈ సమస్యకు ముగింపు లభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించడంతో గ్రామస్థులు మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందిస్తూ.. సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) మెదక్ జిల్లా ప్రతినిధి
కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం (85) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.భూ సమస్యలు 36,పింఛన్లు 02 ఇందిరమ్మ ఇండ్లు 17,ఇతర సమస్యలు 30 మొత్తం 85 వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు.అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని,అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




ఆమనగల్, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం అధికారి కళావతి ఆదేశానుసారంగా లయన్స్ క్లబ్ మరియు రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి సంయుక్తంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె. గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు కంటి దానం, నేత్రదానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ లయన్స్ క్లబ్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 72 మందికి పరీక్షలు నిర్వహించగా, కడ్తాల్, ఆమనగల్ మండలాలకు చెందిన 45 మంది నీ ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ ఏనుగొండలోని రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి పంపించారని పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల దేవి, హెచ్ఈఓ తిరుపతిరెడ్డి, ఏపీఎంఓ చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, జిల్లా చైర్మన్ యాదయ్య, కార్యదర్శి గంప శ్రీను, ఉపాధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి కొరివి వెంకటయ్య, క్లబ్ పిఆర్ఓ పాషా, లయన్ సభ్యులు సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణంకు విరాళం



యాచారం,జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ను మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బేడ బుడగ జంగాల కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలసి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణం చేస్తున్నాం అని తెలిపారు . ఈ సంద్భంగా దేవాలయం నిర్మాణానికి రూ 1,00,000/- లు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... భవిష్యత్తులో బేడా బుడగ జంగాల కులస్తులకు అండగా ఉంటానని మాల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్ మరియు బేడ బుడగ జంగాల సంగం అధ్యక్షులు కడమంచి రాజు ఉపాధ్యక్షులు ఆన రాశి రాజు ప్రధాన కార్యదర్శి ఆనరాశి శ్రీనివాస్ కార్యదర్శి ఆన రాశి మురళి కడమంచి శివ యూత్ అధ్యక్షులు ఇప్ప అంజి ఉపాధ్యక్షులు మోతే రమేషు మిరియాల కృష్ణ మరియు మిర్యాల రమేష్ కడమంచి జంగయ్య కడమంచి యాదగిరి నిదాన కవి శివ ఇప్ప కృష్ణ ఇప్ప రామాంజనేయులు ఇప్ప మహేందర్ మోతే కృష్ణ మిర్యాల గోపి ఇ ప్ప శివ కడమంచి శివశంకర్ కడమంచి వినయ్ ఆనరాశి అజయ్ ఇప్ప అంజి స్వరాజ్ ఇప్ప రాజు ఆనరాసి చందు మోతే ఈశ్వర్ ఇప్ప సంజీవ సంఘంసభ్యులు తదితరులు ఉన్నారు.

# భూభారతి కొత్త చట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారం

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కడ్తాల్, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి కొత్త చట్టం 2025 తీసుకువచ్చిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ సదస్సులో తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించే సమస్యలను దరఖాస్తు చేసుకుంటే అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్డిఓ స్థాయిలో కూడా పరిష్కరించేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ భూభారతి రెవెన్యూ సదస్సులను రైతన్నలు సద్వినియోపరుచుకొని లబ్ధి పొందాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో పడేసి.. భూభారతి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఘనత అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల తహసిల్దార్ షేక్ ముంతాజ్ బేగం, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మార్కెట్ కమిటీ సభ్యులు నరేష్, చందోజీ , రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## విశ్వాసంతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**- ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య**





**తూప్రాన్, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ లోనీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫామ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు విశ్వాసంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాధా కిషన్, ఎంఈవో, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఆదర్శ దంపతులకు సన్మానం



**కరీంనగర్, జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ చైర్మన్, వేములవాడ ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం ఉపాధ్యక్షులు, ఆల్ ఇండియా పోస్టల్ అండ్ ఆర్ ఎం స్ పెన్షనర్స్ తెలంగాణ ఉపాధ్యక్షులు, ఉప్పల రామేశం బి అనసూయ దంపతుల 54 వ పెళ్లిరోజు సందర్భంగా వాసవి క్లబ్ కపుల్స్ కరీంనగర్ అధ్యక్షులు జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుద్దాల వెంకటేష్, బండ అజయ్ రామ్, తణుకు సాయి కృష్ణ, దేవిశెట్టి నవీన్, బొడ్ల శ్రీరాములు , కూర సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బస్సు భారం!




విద్య అనేది వ్యక్తి జీవితానికే కాక సమాజ పురోగతికీ దారితీసే మార్గం. అదే మార్గాన్ని ఎన్నుకుంటున్న వేలాది మంది విద్యార్థులకు ఇప్పుడు ప్రభుత్వ విధానాలు అడ్డంకులుగా మారుతున్నాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బస్ పాస్ ధరలు పెంచిన నిర్ణయం, ప్రభుత్వ విద్యాసౌలభ్యాలపై నమ్మకంతో చదువు సాగిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు పెద్ద భారంగా మారింది. ఇప్పటికే స్కాలర్‌షిప్‌లు ఆలస్యం అవుతున్నాయి. హాస్టల్ వసతులు సరిగ్గా లేవు. కళాశాలల దూరం దాటి వచ్చేవారికి బస్సు ప్రయాణం తప్పదు. ఇప్పుడు పెరిగిన బస్ పాస్ ధరలతో తల్లిదండ్రులు ఆర్థికంగా నిలువలేకపోతున్నారు. చదువుకు పెద్దగానే నిలిచే ఈ నిర్ణయం వెనుక ప్రభుత్వ దృష్టిలో విద్య ఎంత ప్రాధాన్యం కలిగి ఉందన్న ప్రశ్న జనాల్లో మొదలైంది. ప్రజల ప్రభుత్వమంటే అది వర్గ భేదం లేకుండా అందరికీ తోడుగా ఉండాలి. విద్య విషయంలో మరింత జాగ్రత్త చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. విద్యార్థుల చదువును ప్రోత్సహించాల్సిన చోట, వారిపై అదనపు భారం మోపడం అత్యంత దురదృష్టకరం. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ కళాశాలలకోసం ప్రతి రోజు బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల పరిస్థితిని ఒకసారి ఆలోచిస్తే.. ఈ పెంపు నిర్ణయం ఎంత మానవీయతకు విరుద్ధమో అర్థమవుతుంది. విద్య అనేది ఒక సమానత్వపు హక్కు. దానిని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ తరహా భారం మోపడం ద్వారా విద్యలో వర్ణభేధాన్ని ప్రభుత్వమే పెంచే అవకాశాలు ఉన్నాయి. ఉన్నవారికి ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్, ఉండే వసతులు ఉండవచ్చు. కానీ సాధారణ కుటుంబాల పిల్లలకు ఈ పెంపు చదువు మానాల్సిన స్థాయిలో ప్రభావితం చేస్తోంది. విద్యార్థి సంఘాలు కోరుతున్నది తగినదే – విద్యను అందుబాటులో ఉంచే విధంగా పాస్ ధరలను తగ్గించాలని, విద్యను భారం కాకుండా ఆశయంగా మలిచే విధంగా ప్రభుత్వ నడుముద్దీంతో ముందుకు రావాలని గట్టిగా కోరుతున్నాయి. ఎందుకంటే.. భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధికి ఈ విద్యార్థులే బలంగా నిలవాలి.

వ్యాసకర్త
చెలిమెల మణివర్ధన్
న్యాయ విద్యార్థి



## ప్రభుత్వ పథకాల అమలుపై ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**దామరచర్ల, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

దామరచర్ల మండల ఎంపీడీవో తో రాజీవ్ యువ వికాసం మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై లబ్దిదారులకు అందే విధి విధానాలను కాంగ్రెస్ యువనేత సిద్దు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహా రెడ్డి ఎంపీడీవో తో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చొరవ తీసుకుంటున్నామని అధికారులను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి తేజ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ శివ నాయక్, వంశీ, మాలోతు శివ నాయక్, రాంబాబు నాయక్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల భారీ ర్యాలీ



**మహబూబ్నగర్,జూన్ 16( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలో నిరుద్యోగులు భారీ ర్యాలీ చేపట్టారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా గ్రంథాలయం నుంచి వినుకొండ ప్రధాన రహదారి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, రెండు లక్షల ఉద్యోగాలు వెంటనే ప్రకటించాలని, నిరుద్యోగులు హామీలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## గట్టుప్పలపల్లి లో రైతు నేస్తం కార్యక్రమం




**తలకొండపల్లి,జూన్ 16( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుప్పల పల్లి గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమానికిహాజరైన వ్యవసాయ అధికారి రేణుక మరియు ఏఈఓ అర్చన గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు మిన్నాల డేవిడ్, రెణు రెడ్డి, తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విష్ణు గౌడ్, చంద్రధన, చిత్తరంజన్, రాజేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, మట్ట అంజయ్య, చిట్టి రాజశేఖర్, ముత్యాలు, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్,రాజేందర్ నాయక్, పవన్, వాల్మీకి, ఏదుల మచ్చందర్, మరియు వివిధ గ్రామాల రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



**రంగారెడ్డి,జూన్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రాష్ట్రంలో వర్షాల కురుస్తుండడంతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రిలో సరిపడ మందులను నిలువ చేసుకోని సిద్ధంగా ఉండాలని, ప్రజలకు 24 గంటలు వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు.

## శ్రీ రంగవరం గ్రామంలో ఎంపీ ఈటెల రాజేందర్ పాఠశాల సందర్శన



**మేడ్చల్, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మేడ్చల్ మండలం శ్రీ రంగవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీ ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలోని సౌకర్యాలు, సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.

# జేపీసీ అడ్హాక్ కమిటీకి కొత్త కన్వీనర్లు ఎంపిక

**-గ్రామపంచాయతీ సిబ్బందికి శాశ్వత ఉద్యోగ భద్రత డిమాండ్**








**మహేశ్వరం,జూన్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల హడ్ హక్ కమిటీ ఏర్పాటు.పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నేతలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు,సాదుల శ్రీకాంత్,బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు.త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని,పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని,కారోబార్,బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని,గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ అడ్హాక్ కన్వీనర్లుగా పిల్లి రవి,మేకల శ్రీధర్,కంజర్ల భాస్కర్,జంగయ్య, వంగ రవీందర్,మురళి,కొండ గొర్ల శీను,అంకం సదానందం,రత్నాపురం పద్మారావు,చిలుక మారుతి.సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు.హడ్ హాక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా ముఖ్య నాయకులు జొన్నకోటి వెంకటేష్,బాలరాజు, శ్రీనివాస్,దయాకర్ రెడ్డి, ములుగు సురేందర్,రాగల లక్ష్మణ్, పరశురాములు రాజు,విజయ్,సంతోష్ కుమార్, కృష్ణ, కనుకయ్య, రమేష్,తిరుపతి, మహేందర్, శేఖర్ కొమురవెల్లి ప్రదీప్ సతీష్,ప్రభాకర్, గొల్లపల్లి బాబు,ఇప్ప వెంకటేష్, బాలరాజు, ఆంజనేయులు, రాజ్ మీరు, రాజేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# బిఆర్ఎస్ పార్టీకి రాములు ముదిరాజ్ మరణంతో తీరని లోటు మాజీమంత్రి

**-మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు తండ్రి**

**-మరణ వార్త తెలిసిన వెంటనే తుమ్మలూరు గ్రామానికి చేరుకొని నివాళులర్పించిన మాజీ మంత్రి**



**మహేశ్వరం,జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామానికి చెందిన రాజమోని.రాజు ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు రాజమోని.రాములు ముదిరాజ్ మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన తుమ్మలూర్ గ్రామం చేరుకుని రాములు పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నాన్న లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని రాజు ఓదార్చారు...మాజీ మంత్రి తో పాటు పాటు మహేశ్వరం మండలం పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ ,వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి ,మహేశ్వరం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్ ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం.సుధాకర్ రెడ్డి ,కర్రోళ్ల చెంద్రయ్య ,జాన్ రెడ్డి ,దేవుల నాయక్ ,మిద్దె.విద్యాకర్ ,మాజీ సర్పంచ్లు మంత్రి రాజేష్ ,గాదె.థామస్ రెడ్డి ,మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ ,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని. ప్రభాకర్,గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు.కృష్ణా యాదవ్,శివ,తుమ్మలూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రామకృష్ణారెడ్డి

**-ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయించిన పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి**



**మహేశ్వరం,జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... దగ్గరుండి ముగ్గు పోయించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారందరికీ నేను దగ్గరుండి మొదటి విడత రెండో విడత మూడో విడతలు గా ప్రతి ఒక్కరికి గ్రామంలో బిల్లులు వచ్చే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్లకు మట్టిని కల్పించాలి

**-చిక్కిరి.శ్రీకాంత్**

**-ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వాళ్లకు మాత్రమే మట్టిని గ్రామంలో తీసుకునే అవకాశం కల్పించాలి**

**-తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్**



**మహేశ్వరం,జూన్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రం లో గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరైతే అర్హులుగా ఉన్నారో గుర్తించి వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మాత్రమే మట్టిని కూడా సరఫరా చేయాలని మరియు కొంతమంది ఇదే అదనంగా చూసుకొని ఒక్క ట్రాక్టర్ కి 400 నుండి 500 వరకు తీసుకోవడం జరుగుతుంది.పూర్తిగా ఇంటి దగ్గరికి వచ్చే వరకి 1500 వరకు ఒక్క టాక్టర్ మట్టికి ఖర్చు వస్తుంది దయచేసి ప్రభుత్వం వెంటనే దీనిపైన గ్రామంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు ఎవరైతే నిర్మించుకుంటున్నారో వారందరికీ కూడా గ్రామం లోనుండి మట్టి తీసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు అలాగే ఈ యొక్క దళారులు ఎవరైతే ఉన్నారో.. 500 కు 400 కు మట్టి అమ్ముకుంటున్నారో... బయటి వారికి అమ్ముకునే సరే కానీ ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం ప్రభుత్వం సహాయం చేయాలని.. గ్రామంలోనే అవకాశం కల్పించాలని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్ల నిర్మాణాలు



**కల్వకుర్తి,జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేశ్, సహకారంతో రెండు కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు , పట్టణ అధ్యక్షుడు భావండ్ల మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, తెలంగాణ జాగృతి అధ్యక్షుడు దార యోని గణేష్, భగత్ సింగ్, అల్లుడు కృష్ణ, కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్యవైశ్య మహాసభల మండల అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సబ్బు ముత్యాలు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడూరు కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సబ్బు తరుణ్, కోశాధికారి గుండ్ల రేవంత్, సంఘం నాయకులు గద్దె రవి, బచ్చు మురళి,రాము, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు తప్పక పాటించాలి

**పుస్తకాలు,దుస్తులు అమ్మొద్దు డీఈవో ఎండి అబ్దుల్ ఘని**



**వనపర్తి,జూన్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కచ్చితమైన నిబంధనలను పాటించాలని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని అన్నారు. పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు ఇతర స్టేషనరీ, యూనిఫాం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ పేరుతో ప్రభుత్వ అనుమతి పొందారో అదే పేరుతో పాఠశాల నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేయాలని, విద్యా సంవత్సరం ముందుగానే పాఠశాలలు తరగతుల వారిగా ఫీజు పట్టుకులర్స్ వారి పాఠశాలలో డిస్ప్లేలో ఉంచాలని ఆయన అన్నారు.

# వెల్టూర్ లో రైతు నేస్తం కార్యక్రమం

**-1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం.**

**-రైతు వేదిక వెల్టూరు క్లస్టర్-పెద్దమందడి (మం).**




**జూన్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్): 16.జిల్లా ప్రతినిధి.వనపర్తి.** పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామంలో, సోమవారం రైతు వేదికలో సమయం 4 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో సీఎం ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడోదశలో భాగంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సీఎం. రేవంత్ రెడ్డి వానాకాలం రైతు భరోసా, తో పాటు పలు పథకాల గురించి వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ (మాజీ) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఏఈఓ వినోద్ కుమార్, మోహన్ రావు, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జి.ప్రేమ్ సాగర్, జగదీశ్వర్ రెడ్డి, ఉప్పర సంఘం మండల అధ్యక్షుడు దిండు చంద్శేఖర్, కుర్వ బాలచంద్రయ్య, పట్నం సత్తన్న, డి.శ్రీనివాసులు, ఏ.శ్రీనివాసులు, జి.ఆంజనేయులు, పి.మల్లికార్జున్, దిండు చంద్రశేఖర్, చింతల వెంకటేష్, ఎన్.శివశంకర్, జి.బుచ్చన్న, మూలమల్ల కృష్ణ, ఉప్పరి రామ్ చంద్రయ్య, దయ్యాల దాసు,సాకే కృష్ణ, జిఎల్.మహేశ్వర్ రెడ్డి, దిండు వివేక్ సాగర్, వడ్డే శేఖర్, దిండు రవి సాగర్,మిల్లర్ రాజు,దిండు ఉదయ్,కుమ్మరి కొండన్న,చందు రెడ్డి,రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్దండలో రైతు వేదికలో భూ భారతి వీడియో కాన్ఫరెన్స్



**వెల్దండ,జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వెల్దండ మండల కేంద్రంలో ని రైతు వేదిక లో వ్యవసాయ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు భూభారతి వల్ల రైతులకు జరుగుతున్న మేలును వివరించారు. రైతుల భూముల సమస్యల స్వతంత్ర పరిష్కారానికి భూభారతి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ యాదవ్ ,రషీద్,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కి లంచం తీసుకుంటూ పట్టుబడిన డిఈఓ




**ములుగు, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
డీఈఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుని వద్ద లంచం తీసుకుంటుండగా జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణినితో పాటు కార్యాలయ ఉద్యోగి దిలీప్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కన్నాయిగూడెం మండలానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత సంవత్సరం అనారోగ్యం కారణంగా సెలవు తీసుకున్నాడు. సెలవు తీసుకున్న అనంతరం విధుల్లో చేరిన ఉపాధ్యాయుడు సెలవు దినాలలో వేతనం బిల్లును మంజూరు చేయాలని డీఈఓను కోరడంతో 25 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ తో పాటు కార్యాలయ ఉద్యోగికి రూ.20 వేల ను ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు.

## సర్వే నెంబర్ 574 భూ హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సీపీఐ నేతల వినతి



**తిమ్మాపూర్, జూన్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలో 574 సర్వే నెంబర్లో గల 13 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమిని భూభారతి పోర్టల్లో ప్రొహిబిటెడ్ లిస్టులో చేర్చడంతో పాటు సర్వే నెంబర్‌కు హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సీపీఐ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ 574 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని జ్యోతిష్మతి కళాశాల యాజమాన్యం అక్రమంగా ఆక్రమించి భవనాలు నిర్మించిందని తెలిపారు. ఇప్పటివరకు అధికారుల చర్యలు లేకపోవడంతో కళాశాల యాజమాన్యం ప్రభుత్వ భూమిలో తరగతులు నిర్వహిస్తోందని ఆరోపించారు. కరీంనగర్–హైదరాబాద్ నేషనల్ హైవే సమీపంలో 150 కోట్ల విలువైన ఈ భూమిని కబ్జా చేసిన అధికారుల నిర్లక్ష్యం దారుణమని పేర్కొన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి సర్వే నంబర్ల కొలతలు వేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని, లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేదలతో ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, ఉపాధ్యక్షులు కలుకం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అయిత దీక్షిత పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం



**కరీంనగర్, జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అయిత దీక్షిత పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళలకు చీరలు, స్టీల్ బాక్సులు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్టేషనరీ వస్తువులు, నోట్ బుక్స్, పెన్నులు, ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గవర్నమెంట్ స్కూల్ కి ప్రైవేట్ బస్సు

-జెడ్పీహెచ్ఎస్ కోళ్ల పడకల్ స్కూల్‌కు కొత్త బస్సు ప్రారంభం
- గ్రామాల పెద్దల సమన్వయంతో గొప్ప ఉపకారం.



**మహేశ్వరం,జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ (జిల్లా పరిషత్ హైస్కూల్) ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కొత్త స్కూల్ బస్సును ప్రారంభించారు. ఈ బస్సు పోరండ్ల,దుబ్బచర్ల, సుభన్‌పూర్, దిల్వార్ గూడా, షేర్ గూడెం భద్రాయపల్లె,సిద్ధాపురం వంటి పక్క గ్రామాల పిల్లలను కోళ్ల పడకల్ పాఠశాలకు రవాణా వసతులు లేనందున,పాఠశాలకు టైం రాలేకపోతున్నారని స్కూల్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సమన్వయం చేస్తూ ఏదైనా సహకారం అందించాలని తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీగా,కోళ్ల పడకల్ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు – డిజిటల్ తరగతులు, కంప్యూటర్లు,శుభ్రమైన వాష్‌రూమ్స్, మధ్యాహ్న భోజనం,పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్ – అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గు చూపకుండా,స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యనందించాలన్న లక్ష్యంతో గ్రామ పెద్దలు,యువకులు, ప్రజాప్రతినిధులు కలిసి బస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందిగామ నర్సింహా,హన్మగాళ్ల చంద్రయ్య,ఇప్పలపల్లి నారాయణ రెడ్డి,ఐతావాదా నర్సింహా,ఆవుల మల్లేష్,చేపంగి ప్రవీణ్, సంఘం భాస్కర్ గౌడ్,సోలిపేట అనంత రెడ్డి,ఎల్కటి రఘుపతి,కట్టెల శేఖర్,నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. స్కూల్ టీచర్ల బృందం కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంక్షేమం పట్ల తమ కృతనిశ్చయాన్ని వ్యక్తపరిచారు. మన ఊరిలోని స్కూల్‌ను మనమే అభివృద్ధి పరచుకుందాం అనే నినాదంతో గ్రామ ప్రజలు చొరవ తీసుకోవడం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక టోకెన్ల జారీ

-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, జూన్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక రవాణా చేయడానికి వీలుగా టోకెన్లు జారీ చేస్తున్నట్టు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, ఆ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని చెప్పారు. అందుకు అనుగుణంగా లబ్ధిదారులకు ఇసుక టోకెన్లు అందజేస్తున్నమన్నారు. ఈ టోకెన్లను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. చెక్కుల పంపిణీ ప్రక్రియ వేగవంతం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేశామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. 15వ విడతలో మానకొండూరు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు రూ.12,93,00 మంజూరు కాగా వాటిని చెక్కుల రూపంలో ఇప్పుడు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గతంలో మాదిరి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయాలను వెనువెంటనే మంజూరు చేస్తున్నట్టు ఆయన వివరించారు. నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ల ద్వారా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి రేమిడి తిరుపతిరెడ్డి, బండి మల్లేశం గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, కొండ సురేష్, ఎండి ఇర్ఫాన్, నరేష్ , కనకం కుమార్, సహదేవ్, గుడాల మహేందర్, సాయి రి దేవయ్య, మడుపు ప్రేమ్ కుమార్, బాకారపు రమేష్, సంతోష్, గొల్లెన కొమురయ్య, నాగిశెట్టి రాజయ్య, తిరుపతి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలి

– చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రైవేటు ఆసుపత్రుల బారినపడకుండా ప్రభుత్వ ఆసుపత్రులు వైద్య సేవలు ఉచితంగా పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కోరారు.
సోమవారం ఆయన ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండల పరిధిని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులు ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాలను మెరుగుపరిచిందన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని చెప్పారు. వైద్యపరమైన సమస్యలతో బాధపడేవారు తనను సంప్రదిస్తే సలహా, సూచనలు ఇస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బిల్లుల చెల్లించలేక సతమతయ్యే వారికి ఆర్థికంగా చేదోడుగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నదని ఆయన చెప్పారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి వైద్యం పొందిన పేదలు సకాలంలో దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. 55 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి 15వ విడతలో తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 15,07,500 రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. వాటిని చెక్కుల రూపంలో పంపిణీ చేసి ఉన్నట్టు ఆయన వివరించారు. ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిన వారు సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతి రెడ్డి కుంట రాజేందర్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, బుదారపు శ్రీనివాస్, రెడ్డి గాని రాజు, ఎలుక పెల్లి సంపత్, ఎండి ఆశిక్ పాష, పోలు రాము, రమేష్, ఎండి రజాక్ తోపాటు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కానిస్టేబుళ్లకు బేసిక్ ట్రైనింగ్ ప్రారంభం

91 మందికి కరీంనగర్ పీటీసీలో 9 నెలల శిక్షణ






**కరీంనగర్, జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ పోలీస్ శాఖలో నియమితులై వివిధ కారణాల వల్ల శిక్షణకు హాజరుకాలేకపోయిన 91 మందికి బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ సోమవారం కరీంనగర్‌లోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ప్రారంభమైంది. 9 నెలలపాటు ఈ శిక్షణ కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణార్థులకు ప్రేరణాత్మక సూచనలు చేశారు. "పోలీసు అనేది కేవలం ఉద్యోగం కాదు… సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత. తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. ఆ ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలంటే శిక్షణను క్రమశిక్షణతో, నిబద్ధతతో పూర్తి చేయాలి" అని అన్నారు. శిక్షణలో రెండు సెమిస్టర్లుగా చట్టాలపై సన్నిహిత అవగాహన, ఆయుధాల వినియోగం, క్రైమ్ సీన్ హ్యాండిలింగ్, సైబర్ నేరాల నియంత్రణ, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై ప్రాయోగిక బోధన ఉంటుందని తెలిపారు. ఇందులో సివిల్ – 25, ఏఆర్ – 11, టీజీఎస్పీ – 52, ఎస్పీఎఫ్ – 1, ఐటీ & సీ విభాగానికి చెందిన ఇద్దరు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కమిషనర్ గౌష్ ఆలం పీటీసీ ఆవరణలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీటీసీ ప్రిన్సిపల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ బి. మోహన్ (డీఎస్పీ), డీఎస్పీలు మల్లికార్జున్, మహేష్ బాబు, శ్రీనివాస్, విజయపాల్ రెడ్డి, గంగాధర్, శివరామయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు చేయూత

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**బెజ్జంకి, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రైవేటు వైద్యం ఖరీదైనదిగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనందిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం బెజ్జంకి మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం పొంది బిల్లులు చెల్లించిన పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఆయన వివరించారు. ఒకవైపు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూనే మరోవైపు ఎల్వోసీల ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో అధునాతన వైద్యాన్ని అందిస్తున్నామని ఆయన చెప్పారు.

అంతేకాకుండా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ ఫథకాలను అమలు చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రజారోగ్యంపైన, వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యంతోపాటు వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడం కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ మొత్తాన్ని పెంచిందని ఆయన గుర్తు చేశారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి వైద్యం పొందిన పేదలు సకాలంలో దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.

**రూ.7.49 కోట్ల చెక్కులు పంపిణీ**

బెజ్జంకి మండలానికి 15వ విడతలో సీఎంఆర్ఎఫ్ కింద 7.49 లక్షల రూపాయలు రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ శాసనసభ్యులు సత్యనారాయణ తెలిపారు. వాటిని చెక్కుల రూపంలో 31 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్ , బైర సంతోష్,రావుల నరసింహ, మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి, పి సంతోష్,పులి రమేష్, బండిపల్లి రాజు, మచ్చ కుమార్, జహంగీర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపాలిటీలో ఎంపీ ఈటెల రాజేందర్ పర్యటన



**మేడ్చల్, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్ మున్సిపాలిటీలో కలపబడ్డ రావల్ కోల్ తండా, సైదోని గడ్డ తండా గ్రామాల్లో ఎంపీ ఈటెల రాజేందర్ పర్యటించారు. ఈ తండాల్లో అంగన్వాడి కేంద్రాలు, డ్రైనేజీ సమస్యలు పరిశీలించిన ఆయన, రోడ్డు మీద నుండి లోపలికి రావడానికి లైట్లు లేకపోవడం గ్రామస్థుల దుస్థితిని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామంలోని మురికినీళ్లు పంట పొలాల మీదకు పోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దుర్గంధంతో వరికోసే సమయంలో మిషన్లు రావడం లేదని స్థానికులు తెలిపారు. మురికి కాలువ సమస్యలు తీర్చాలని, తండా లోపలికి రావడానికి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ఎంపీ ఈటెల రాజేందర్ ను కోరారు. తనను గెలిపించిన ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యత అని పేర్కొంటూ, అతి త్వరలో సమస్య పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**గన్నేరువరం, జూన్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రైతు నేస్తం పేరిట రైతు భరోసా డబ్బుల జమ కార్యక్రమం పై సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. తిమ్మాపూర్, మానకొండూరు, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయన గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. చెక్కుల పంపిణీ అనంతరం గన్నేరువరం మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు 5,67,500 రూపాయల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, మార్గం మల్లేశం, కళ్లెం మల్లారెడ్డి, చింతల శ్రీధర్, సంపత్, పులి కృష్ణ, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఎంపీ వద్దిరాజు సంఘీభావం...



**హైదరాబాద్,జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు బయలుదేరిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆయన్ను కలిసి తన సంఘీభావం తెలిపారు. ఫార్ములా ఈ- కార్ రేసింగ్ నిర్వహణ, ఒప్పందంలో అవినీతి చోటు చేసుకుందన్న నిందారోపణలతో మాజీ మంత్రి కే.టీ.రామారావుపై ఏసీబీ కేసు బనాయించి నోటీసులు పంపడం తెలిసిందే.ఈ సందర్భంగా సోమవారం ఉదయం విచారణకు హాజరయ్యేందుకు గాను ఏసీబీ డైరెక్టర్ కార్యాలయానికి కేటీఆర్ బయలుదేరడానికి ముందు నందినగర్ లోని నివాసంలో ఎంపీ రవిచంద్ర ఆయన్ను కలిసి తన సంఘీభావం ప్రకటించారు.ఆ తర్వాత తెలంగాణ భవన్ లో కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతున్న సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎంపీ వద్దిరాజు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గాంధీ ఆసుపత్రిని సందర్శించి వైద్య, ఔషధ సదుపాయాలు, రోగులకు అవసరమైన వసతి, భోజన వ్యవస్థలు, వైద్యులకు అవసరమైన పరికరాలు, రోగ నిర్ధారణ, పరీక్ష కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో "పీ.ఎం. కేర్స్" నిధులతో అత్యవసరంగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ ను సందర్శించి, పరికరాల ప్రస్తుత పనితీరు, స్థితిగతులను సమీక్షించారు. గాంధీ ఆసుపత్రిలోని మురుగు నీటి వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందిస్తున్న వైద్య చికిత్సల గురించి సూపరింటెండెంట్‌తో పాటు సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణ, ప్రస్తుత ఖాళీలు, వైద్య సిబ్బంది సంఖ్య, డాక్టర్ల కొరత గురించిన వివరాలను సమీక్షించారు.

# పోలీసులకు నైపుణ్య శిక్షణ

**కరీంనగర్ సిటీసీలో సెక్టార్, ఇన్వెస్టిగేటింగ్ అధికారులకు వర్క్‌షాప్**



**కరీంనగర్, జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విచారణలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సెక్టార్, ఇన్వెస్టిగేటింగ్ అధికారులైన హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు కరీంనగర్ సిటీసీలో సోమవారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "పౌరుల ఫిర్యాదుల స్వీకరణ నుండి ఎఫ్ఐఆర్ నమోదు వరకు, క్రైమ్‌సీన్ పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, నిందితుల అరెస్ట్ వరకు ప్రతిదీ నిఖార్సైన నైపుణ్యంతో జరగాలి. ఈ శిక్షణ ద్వారా అధికారులకు ప్రాక్టికల్ అవగాహన పెరుగుతుంది. వారు ఎదుర్కొంటున్న సందేహాల నివృత్తికి ఇది ఉపయోగపడుతుంది" అన్నారు. విచారణలో నాణ్యతను మెరుగుపరచే దిశగా ఈ శిక్షణ ప్రయోజనకరమని ట్రైనింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, శ్రీనివాస్, సరిలాల్, బిల్లా కోటేశ్వర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవీన్ మిట్టల్ కు ఘన సత్కారం...

**హైదరాబాద్, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సిసిఎల్ఏగా పనిచేసి రెండు రోజుల క్రితం ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీగా బదిలీ అయిన నవీన్ మిట్టల్ కు ఘనంగా సత్కారం జరిగింది. సోమవారం సిసిఎల్ఏ ప్రాంగణంలో డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ మరియు తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సర్వసాధనంగా ఇలాంటి ఘన సత్కార కార్యక్రమం పదవి విరమణ పొందిన ఐఏఎస్ ఐపీఎస్ లాంటి ఉన్నతాధికారులకు మాత్రమే అరుదుగా జరుగుతుంది. ఇటీవల కాలంలో ఏ ఉన్నతాధికారికి జరగనంత ఘనంగా డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీ.లచ్చిరెడ్డి, రామకృష్ణ, తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వందలాదిమంది డిప్యూటీ కలెక్టర్లు తహసిల్దారులు డిప్యూటీ తాసిల్దార్ లో వీఆర్వోలు ఇటీవల జిపిఓలుగా నియమితులైన వీఆర్వో తదితరులు వందలాదిగా తరలివచ్చి మిట్టల్ సన్మాన కార్యక్రమం లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీసీఎల్ఏ ప్రాంగణంలోకి మిట్టల్ వచ్చిన సందర్భంగా సిసిఎల్ఏ ప్రధాన ద్వారం నుండి సన్మాన వేదిక వరకు రెడ్ కార్పెట్ వేసి భాజ భజంత్రీలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిఏ అధ్యక్షులు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ , తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ రాములు మిట్టల్ చేసిన సేవలను కొనియాడారు. మిట్టల్ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, సీసీఎల్ఏ గా పనిచేసిన పదవీకాలంలో వినూత్నమైన మార్పులను తీసుకువచ్చారని, సాధారణ బదిలీలను చేశారని, ఎన్నికల బదిలీల పేరిట వెళ్లి సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న తహసిల్దార్ లో విజ్ఞప్తి మేరకు తిరిగి పాత స్థానాలకు వచ్చే విధంగా బదిలీ ఉత్తర్వులు ఇచ్చారని, తహసిల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు కల్పించారని కొనియాడారు. భూభారతి చట్టాన్ని రూపొందించడంలో మిట్టల్ కీలక భూమిక పోషించారని, తద్వారా దేశంలోనే ప్రగతి పథంలో రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని వి.లచ్చిరెడ్డి అన్నారు. 317 జీవో లోసుగులను తొలగించి రెవెన్యూ ఉద్యోగుల కుటుంబాలకు ఇబ్బందులు కలగకుండా చేశారని వీ.లచ్చిరెడ్డి, రామకృష్ణ కొనియాడారు. రెవిన్యూ శాఖలో మరెన్నో మార్పులు తీసుకువచ్చారని, జిపిఓల నియామకాలు చేపట్టి వేలాది మందికి ఉపాధి కల్పించాలని వారు వివరించారు. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం కోసం డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తహసీల్దార్స్ అసోసియేషన్ రెవెన్యూ చేసిన విజ్ఞప్తులన్నిటినీ పరిగణలోకి తీసుకొని ఎన్నో జీవోలు ఇచ్చి సమస్యలను పరిష్కరించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ అధ్యక్షులు ఎస్ రాములు, మరియు సెక్రటరీ జనరల్ రమేష్ పాక, పూల్ సింగ్ చౌహాన్, సునీత, రాజు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షురాలు నిర్మల, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు పులి శివ, జిపిఓ నాయకులు తదితరులు వందలాదిగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించి సిసిఎల్ లో ఘన సత్కారం పొందిన నవీన్ మిట్టల్ ను వేదిక దగ్గర నుంచి సీసీఎల్ఏ ప్రధాన ద్వారం వరకు టాప్ లెస్ జీప్ లో ఊరేగింపుగా తీసుకెళ్లి ఘనంగా వీడ్కోలు పలికారు. ఉద్యోగస్తులు మిట్టల్ పై పోలో వర్షం కురిపిస్తూ హర్షద్వానాల మధ్య ఘనంగా వీడ్కోలు పలికారు.






# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వేములవాడ, జూన్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానించారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

మంగళవారం 17 జూన్ 2025

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు, కొప్పుల, సింగిరెడ్డి తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో....



**హైదరాబాద్, జూన్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఏసీబీ విచారణ అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.విచారణ ముగిసిన తర్వాత కేటీఆర్ తెలంగాణ భవన్ చేరుకున్నప్పుడు బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, పెద్ద పెట్టున నినాదాలు చేశారు.మొదట మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,ఆ తర్వాత కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బాల్క సుమన్,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,కంచర్ల భూపాల్ రెడ్డి, నన్నపనేని నరేందర్,భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

## ఇంట్లో తెలిసిన ప్రేమ వ్యవహారం.. జంట ఆత్మహత్య



**యాదాద్రి,జూన్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రైలు కింద పడి ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన భువనగిరి పట్టణ శివారులో రైల్వే ట్రాక్ పై సోమవారం చోటు చేసుకుంది. మృతులను జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం నెమలి కొండకు చెందిన మచ్చ శృతి(23), కే వినయ్ కుమార్(25) గా పోలీసులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన వీరివి పక్కపక్క ఇల్లు కావడంతో గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమ విషయం వీరి పెద్దలకు తెలియడంతో ప్రేమ వివాహానికి నిరాకరిస్తారని అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి తర్వాత భువనగిరి శివారులో అనంతారం ఫ్లైఓవర్ కింద సికింద్రాబాద్ నుంచి వైజాగ్ వైపు వెళ్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తోంది. రైల్వే పోలీసులకు తెలియడంతో పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

# బరువు తగ్గాలా? ఈ డ్రింక్స్ తో సులువు!





**ఇంట్లోనే సులభంగా తయారుచేసుకునే శక్తివంతమైన 5 డిటాక్స్ పానీయాలు**
ఆధునిక జీవనశైలిలో ఎక్కువగా కూర్చునే అలవాట్లు, చెత్త ఆహారపు అలవాట్లు వలన శరీర బరువు వేగంగా పెరిగిపోతోంది. జిమ్‌లు, డైట్లు, పర్సనల్ ట్రైనర్‌లతో పాటు ఇప్పుడు చాలామంది సహజమైన పద్ధతులను కూడా అనుసరిస్తున్నారు. ముఖ్యంగా శరీరాన్ని డిటాక్స్ చేసే పానీయాల వినియోగం ఈ మధ్య ఎక్కువైంది. సులభంగా ఇంట్లో తయారుచేసుకునే ఈ 5 హెల్తీ డ్రింక్స్ బరువు తగ్గాలనుకునే వారికే కాకుండా, ఆరోగ్యంగా ఉండాలనుకునే ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగపడతాయి.

**నిమ్మ -పుదీనా: జీర్ణక్రియకు సహాయకం**
నిమ్మలో ఉండే సిట్రిక్ యాసిడ్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. పుదీనా తాజా రుచితో పాటు శరీరంలోని వేడిమిని తగ్గిస్తుంది. ఈ రెండింటినీ కలిపి 1 లీటర్ చల్లని నీటిలో రెండు గంటలు నానబెట్టి తాగితే శరీరం సులువుగా డిటాక్స్ అవుతుంది. ఇది ఆకలి నియంత్రణలోకి తీసుకువచ్చి బరువు తగ్గే దిశగా తోడ్పడుతుంది.

**దోసకాయ-నిమ్మ: తేమతో నిండిన ఫ్యాట్ బర్నర్**
వేసవి వేడి మధ్య శరీర తేమ కోల్పోవడాన్ని నివారించే ఈ కాంబినేషన్ మెటాబాలిజాన్ని గణనీయంగా పెంచుతుంది. చిన్నసైజ్ దోసకాయ ముక్కలు, అర్ధ నిమ్మరసం కలిపి నీటిలో రెండు గంటలు నానబెట్టి తాగితే ఒత్తిడిని తక్కువ చేస్తూ శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది.

**ఆపిల్-దాల్చిన చెక్క: రుచి, ఆరోగ్యం రెండూ**



ఆపిల్‌లో ఉండే ఫైబర్, దాల్చిన చెక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మెటాబాలిజాన్ని వేగవంతం చేస్తాయి. ఆపిల్ ముక్కలు, దాల్చిన చెక్క ముక్కల్ని నీటిలో నానబెట్టి తాగడం ద్వారా బరువు తగ్గే ప్రయాణాన్ని ఆరోగ్యంగా కొనసాగించవచ్చు. ఆకలిని నియంత్రించడంలో ఇది దివ్యౌషధం.

**అల్లం -నిమ్మ: ఉదయాన్నే శక్తివంతమైన ప్రారంభం**
ఉదయం ఖాళీకడుపుతో తాగిన గోరువెచ్చని నీటిలో అల్లం తురుము, నిమ్మరసం కలిపిన ఈ డ్రింక్ జీర్ణక్రియను ఉత్తమంగా ప్రేరేపిస్తుంది. విటమిన్ %జ% సమృద్ధిగా ఉండే నిమ్మ శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపించడంలో సహాయపడుతుంది.

**ఖర్జూరం -దాల్చిన చెక్క: సహజ మిఠాయి, ఆరోగ్య కలయిక**
రాత్రిపూట నానబెట్టిన రెండు ఖర్జూరాలు, చిన్న ముక్క దాల్చిన చెక్కతో తయారైన ఈ డ్రింక్ షుగర్ క్రేవింగ్స్ తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికీ ఇది సురక్షితమైన శక్తివంతమైన ఎంపిక.

ఈ డ్రింక్స్ బరువు తగ్గడంలో అద్భుతంగా సహాయపడతాయి. కానీ అవి ఒక్కవాటి వల్లే మార్పు కలగదని గుర్తుంచుకోవాలి. వాటితోపాటు సరైన ఆహార నియమాలు, వ్యాయామం తప్పనిసరి. ఆరోగ్యంగా బరువు తగ్గాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ సహజ మార్గాలను స్వీకరిస్తే, ప్రయోజనాన్ని నిశ్చయంగా పొందవచ్చు.

ఆరోగ్యం కోసమే ఆచరణలోకి మార్పు అవసరం. సహజంగా సమర్థవంతంగా!

వ్యాసకర్త
నరేష్ దండు
చైర్మన్
పర్యావరణ పరిరక్షణ సమితి



# నేనేమైనా ఉగ్రవాదినా.. నక్సలైటునా..!?

- -షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- -బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
- -షాద్ నగర్ రాజకీయ చరిత్రలో ఫోన్ ట్యాపింగ్ సంచలనం
- -జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విచారణ
- -గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కీలకంగా సేకరించిన సమాచారం
- -పోలీసుల చేతుల్లో నవంబర్ 15 నుండి 30 వరకు ఫోన్ ట్యాపింగ్ వివరాలు
- -నా గోప్యతను దెబ్బతీసి ఉద్దేశపూర్వకంగా అక్రమంగా 8 కేసులు పెట్టారు..

**షాద్ నగర్, జూన్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేనేమైనా ఉగ్రవాదినా .. నక్సలైటునా దేశద్రోహులు లా పరిగణించి నా ఫోన్ నెంబర్ ను అక్రమ పద్ధతుల్లో తన డాటాను సేకరించి పెద్ద తప్పు చేశారని, ఈ అంశంలో ఎవరిని వదలబోనని ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కుంభకోణం ఎఫెక్ట్ షాద్ నగర్ అసెంబ్లీకి కూడా తాకింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు ధృవీకరించడంతో రాజకీయాల్లో కొత్త మలుపు తిరుగుతోంది. సోమవారం ఆయన రాజధాని లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో పోలీసుల విచారణకు హాజరయ్యారు. మొత్తం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలకంగా మారే అవకాశాలు లేకపోలేదు. అసలు విషయానికి వస్తే జూబ్లీహిల్స్ పోలీసే స్టేషన్ నుండి బీజేపీ సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి ఈనెల 14న విచారణ కోసం పిలుపు రావడంతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగుచూసింది. 2023లో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి సంబంధించిన ఫోన్ నెంబర్ ట్యాపింగ్ జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఈ కేసులో ప్రాథమికంగా విష్ణువర్ధన్ రెడ్డిని విచారణ జరిపేందుకు సోమవారం జూబ్లీహిల్స్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. నోటీసు అందుకున్న విష్ణువర్ధన్ రెడ్డి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు సంబంధించిన డేటా పోలీసుల చేతికి చిక్కినట్లు సమాచారం.

**అసలు ఈ గొడవ ఏంటి..?**



పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగింది. అయితే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయన ఫోన్ కొందరు ట్యాపింగ్ చేయించారు. ఉగ్రవాదులు, నక్సలైట్లు, తదితర అసాంఘీక కార్యకలాపాలు చేస్తున్నారన్న సమాచారంపై అప్పటి పోలీసులు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ నెంబర్ ను చాకచక్యంగా ట్యాపింగ్ చేసేందుకు అనుమతి కోరారు... భద్రత విషయం కాబట్టి ఈ నెంబర్ ను సేకరించి వీటికి సంబంధించిన వివరాలను అప్పటి ప్రభుత్వ పెద్దలు షాద్ నగర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి గుట్టును లాగారు. అప్పటి ఇంటలీజెన్స్ నివేదిక ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలక వ్యక్తిగా సింహం గుర్తుపై పోటీ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు గుబులు పుట్టే విధంగా ఆయన ప్రచారం సాగింది. అయితే విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన పోటీదారుడు అవుతాడని భావించి ఆయన ఫోన్ ను అప్పటి పెద్దలు కొందరు ట్యాపింగ్ చేయించారు. అయితే అసాంఘీక కార్యకలాపాలు సాగించే ఏ ఉగ్రవాదులో, నక్సలైట్లో అన్న కోణంలో విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ నెంబర్ ను సేకరించారు. విషయమేమిటంటే గత ప్రభుత్వ పెద్దలు. ఎన్నికల సందర్భంగా ట్యాపింగ్ చేయించారు కానీ ఆ ఎన్నికల్లో వాళ్లు ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఈ భాగోతం వెలుగుచూసింది. అప్పటికే దీనికి సంబంధించిన హార్ట్ డిస్కులను గత ప్రభుత్వ పెద్దల కనుసైగలతో చాలామటుకు ధ్వంసమయ్యాయి. అయితే అప్పటికే విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ నెంబర్ ట్యాపింగ్ లో ఉండడం, కొత్త ప్రభుత్వం వచ్చాక అతని నెంబర్ తాలూకు వివరాలు యథావిధిగా పోలీసులకు చేరడంతో ఈ బండారం బయట పడింది. గత ఎన్నికల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై 8 ఎలక్షన్ కేసులు పెట్టడం జరిగింది. ఇందులో ప్రధానంగా మహిళలకు పట్టగొలుసులు పంచుతున్నారని. హెల్మెట్లు, తదితర వస్తువుల పంపిణీ జరుగుతుందని, అదేవిధంగా నగదు, మద్యం పంపిణీ చేశారన్న అభియోగాలపై దాదాపు 8 కేసులు కుట్రపూరితంగా నమోదయ్యాయి.

**విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..**
బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాద్ నగర్ మీడియాతో ఫోన్లో మాట్లాడగా ఈ అంశంపై వివరణ ఇచ్చారు. ఈనెల 14వ తేదీన తనకు జూబ్లీహిల్స్ పోలీసుల నుండి నోటీసు అందిందని, పోలీసు విచారణ జాబితాలో తన ఫోన్ నెంబర్ ఉందని, దీనిపై విచారించాలని పిలుపురాగా ఆ నోటీసు అందుకొని విచారణకు హాజరైనట్లు తెలిపారు. నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు సంబంధించిన మీ ఫోన్ డేటా వివరాలు తమ వద్ద ఉన్నాయని, అంతకు ముందు ఉన్న డేటా లేదని పోలీసులు విచారణలో చెప్పినట్లు తెలిపారు. తన నెంబర్ 9618567566 నెంబర్ ట్యాపింగ్ జరిగిందని పోలీసులు ధ్రువకరించినట్లు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆ మధ్య కాలంలోనే తనపై 8 ఎన్నికల కేసులు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు కూడా విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంలో తన ఫోన్ ను చట్ట విరుద్ధంగా ట్యాపింగ్ చేసిన వారు ఎవరైనా సరే, ఎంత పెద్దలైనా సరే, ఏ పార్టీ వారు అయినా సరే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన గోప్యతను భంగపరిచే హక్కు ఎవరికీ లేదన్నారు. ముఖ్యంగా తన ఫోన్ ట్యాపింగ్ జరిగాక తాను ఎవరెవరితో ఏం మాట్లాడానో, ఎన్నికల్లో జర్నలిస్టులు, ముఖ్య నేతలు, అధికారులు, తన బంధువులు, పార్టీ కార్యకర్తలు, తన భార్యాపిల్లలు ఎవరెవరితో సంభాషించానో వీటన్నింటినీ దొంగచాటుగా విని తన ప్రాథమిక హక్కును హరించారని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను ఇంకా దీనికి సంబంధించిన నాయకులు ఎవరైనా సరే చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తాను నక్సలైటు, టెర్రరిస్టును కాదని, తనను ఆ రకంగా చిత్రీకరించి తన నెంబర్ ను తప్పుడు పద్ధతులతో ట్యాపింగ్ చేయించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కును కాలరాయడం భావ్యం కాదని, ప్రభుత్వం అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.